

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,28 నవంబర్ 2025

8 పేజీలు


## నిరుపేదల మెరుగైన వైద్యానికి

# సిఎం సహాయ నిధి చేయూత

**- రూ.35.56 లక్షల చెక్కులు అందించిన మంత్రి పార్థసారథి**




**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం నూజివీడు యంపిడివో కార్యాలయ ఆవరణలో గురువారం నూజివీడు నియోజకవర్గంలో74 మందికి గాను సుమారు రూ. 35.56 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రికొలుసు పార్థసారధి చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అత్యవసర సమయంలో నిరుపేదలు ప్రవేటువైద్యం చేసుకున్ననుముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు.రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు డబ్బులు లేక వైద్యానికి దూరం కాకూడదని ప్రభుత్వం వేలాది కోట్లుఖర్చు చేస్తుందన్నారు. రాష్ట్ర పేద ప్రజలు పూర్తి ఆరోగ్య భద్రత కూటమి ప్రభుత్వా నిది అన్నారు. గత ప్రభుత్వం వైద్యాన్ని తుంగలో తొక్కిందని ఒక్కరికి కూడా ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా సాయం అందించలేదని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యబిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థికసహాయం వెంటనే అందజేస్తామ న్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యపరికరాలు, నిపుణులైన సిబ్బంది, అందుబాటులో ఉన్నారని ప్రజలంతా మెరుగైనవైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న మాకుటుంబాన్ని దేవుడిలా ఆదుకొన్నారని మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామని, తమఆనందాన్ని

- తరువాయి 2లో..

## వాతావరణ హెచ్చరికల దృష్ట్యా

# వేగవంతంగా ధాన్యం సేకరణ

**- అధికారులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిలాల్లో ఈనెల 30వ తేదీ నుండి 3రోజులపాటు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యాధాన్యం సేకరణను మరింత వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అధికారులనుఆదేశించారు. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలపై పంటనష్టం నివారణచర్యలపై అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వర్షాల కారణంగా పంట నష్టం జరగకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. ప్రస్తుతం కల్లాలపై ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందు కు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం తడిచిపోకుండా ఉండేందుకు రైతులకు అవసరమైన టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉన్న విషయాన్నీ రైతు సేవాకేంద్రం పరిధిలోని ప్రతీ రైతుకు తెలియజేయాలని, అవసరం ఉన్న ప్రతీ రైతుకు టార్పాలిన్ అందించేందుకు రైతు సేవ కేంద్రం సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కోత దశకు రాని వరి పంటకు నష్టం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రతీ రైతుకువ్యవసాయ సిబ్బంది శాస్త్రీయపరమైన మార్గదర్శకత్వం చేయాలన్నారు. తెలియజేయాలన్నారు. వర్షాల సమయంలో ధాన్యం బస్తాలనుప్రభుత్వకార్యాలయ భవనాలలో భద్రపరచుకోవచ్చన్నారు.ఈలోగా ఖాళీగాఉన్న భవనాలను గుర్తించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా పంటలకు ఎటువంటి నష్టం కలగకుండా ముందస్తు

- తరువాయి 2లో..

## శ్రీ గంగానమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో

# ఉండాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భక్తుల అభీష్టాలను నెరవేర్చే శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని,జాతర జరిగే అన్ని రోజులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి తమ కుటుంబాలతోపాటు ఏలూరు నియోజవర్గం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. స్థానిక తంగెళ్ళమూడి లోని శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజుబాబుల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జాతరకు ప్రారంభ సూచికగా గురువారం ముడుపు కట్టే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. శక్తివేషాలు, డప్పువాయిద్యాల నడుమవైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్,

- తరువాయి 2లో..

## డిజిటల్ అరెస్ట్ మోసానికి చెక్

### -13 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

**- భీమవరం పోలీసుల స్పెషల్ ఆపరేషన్**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** కంబోడియా కేంద్రంగా డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న అంతర్జాతీయ సైబర్ మోసాలను పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు అతి స్వల్ప సమయంలో ఛేదించారని, ఇందులో పాల్గొన్న 13 మంది నిందితులను అరెస్టు చేసి పెద్ద మొత్తంలో నగదు, డిజిటల్ సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేని పదం. ఇది మోసం చేసే సైబర్ నేరగాళ్ల మాట. ప్రజలు ఇలాంటి మోసాలకు బలికాకుండా అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం,ఖమ్మం,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన 13మంది భారతీయులతో కూడిన ఈస్కామ్ కంబోడియా నుంచి నడిపించబడుతోంది. 'కార్డ్‌డీల్' పేరుతో ఇతరుల బ్యాంకు ఖాతాల ద్వారా డబ్బు తీసుకుని విదేశాలకు పంపే అక్రమ లావాదేవీలను ఈ ముఠా నిర్వహించేది.ఓ 75 ఏళ్ల రిటైర్డ్ ప్రొఫెసర్‌ను నకిలీ వీడియో కాల్ ద్వారా బెదిరించి,సుప్రీంకోర్టు, పోలీసు అధికారులు అన్నట్లుగా నటించి, 'మీపై కేసు ఉంది, వెంటనే డబ్బు పంపాలి

- తరువాయి 2లో..

## దివ్యాంగులు అంది వచ్చిన అవకాశాలు

# సద్వినియోగం చేసుకోవాలి

**బాగా అభివృద్ధి చెందాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 3న నిర్వహించనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణం నందు ఏర్పాటుచేసిన పారా క్రీడల పోటీలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం లాంచనంగా ప్రారంభించారు. తొలుత పారా క్రీడల కోసం అవగాహన నడకను జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించి, బధిర విద్యార్థులతో కలిసి నడిచారు. అనంతరం దివ్యాంగులను ఉత్సాహపరిచే విధంగా వారితో కలిసి స్వయంగా జిల్లాకలెక్టర్ క్రికెట్ ఆడి బ్యాటింగ్, బౌలింగ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏరంగంలోను తీసిపోని విధంగా అన్ని రంగాల్లో పోటీ పడాలన్నారు.మీ సామర్థ్యం,మీ బలం మీకు తెలియదని వైకల్యం లేని వారి కంటే మీరు ఎంతో సమర్థులని పేర్కొన్నారు.మీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని,ఎన్నోఅభివృద్ధి పథకాలతో పాటు ప్రోత్సాహాలను కూడా అందిస్తున్నాయన్నారు. సమాజం అభివృద్ధి అన్ని అంశాలలో వికలాంగుల

- తరువాయి 2లో..

# ఇలపర్రు సర్పంచ్ పద్మావతి దాతృత్వం

**– రూ.1,85వేలు విలువైన ఆర్ఓ ప్లాంట్ పాఠశాలకు బహుకరణ**





**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ మండలం ఇలపర్రు హైస్కూల్లో గ్రామ సర్పంచ్ దాత దండు పద్మావతి ఆర్వో ప్లాంటును గురువారం ప్రారంభించారు. హైస్కూల్ విద్యార్థుల కోసం శుభ్రమైన తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,85,000 విలువైన ఆర్ఓ ప్లాంట్‌ను పాఠశాలకు బహుమతిగా అందించామని సర్పంచ్ పద్మావతి అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూలుకి మౌలిక వసతులు కల్పించే దిశగా సర్పంచ్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఎంతైనా ప్రశంసనీయం, అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇలపర్రు సొసైటీ చైర్మన్ కేతా సత్తిబాబు, ఎంపీటీసీ పడపట్ల పద్మనాగేశ్వరి, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ చికెలే కృష్ణబాబు, చేకూరి రంగరాజు , పాతపాటి సూర్యనారాయణ రాజు, పి.రామరాజు గ్రామ ఉపసర్పంచ్ పిల్లి దుర్గా రావు, వై. వెంకటేశ్వర్లు, పులిదిండి మోహన్, వేగిరాజు వెంకన్నబాబు, సుబ్రహ్మణ్యం, వాకాడ రాముడు, ప్రధానోపాధ్యాయుడు రాంబాబులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి : ప్రజా సంఘాల ఆందోళన




**యలమంచిలి, మేజర్ న్యూస్:** లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చించినాడ గ్రామంలో లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం డివైఎఫ్ఐ కెవిపిఎస్ 5 ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుంటే ప్రస్తుత కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారుణమని ఇది కార్మికులను చిన్నచూపు చూడడమేనని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాలు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కానేటి బాలరాజు బాతిరెడ్డి జార్జి సరిపల్లి జయప్రభ బాజిరెడ్డి సుగుణ,శెట్టిమి భాస్కరరావు,తాడి ఉదయ్ కుమార్,ఆకుమర్తి యేసు రత్నం,పల్లేరు వెంకట స్వామి, గోగినేని సత్యనారాయణ,శెట్టిమి నాగమణి,సత్యవతి, రూతమ్మ,ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ యార్లగడ్డ సేవలు చిరస్మరణీయం





**ఏలూరు,మేజర్‌న్యూస్** దివంగత హేలాపురి లయన్స్ నాయకులు,ప్రముఖ వైద్యులు,లయన్స్ ఇంటర్నేషనల్ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు గ్రహీత, పూర్వపు జిల్లా గవర్నర్ డా.యార్లగడ్డ జగన్మోహనరావు ప్రథమ వర్ధంతి సంస్మరణ సభ హేలాపురి లయన్స్ క్లబ్ నందు నిర్వహించారు. లయన్స్ అంతర్జాతీయ డైరెక్టర్ పర్వతనేని సుభాష్ బాబు, పూర్వపు డైరెక్టర్ చిగురుపాటి వరప్రసాద్,మల్టిపుల్ నాయకులు మూల్పూరి ఉపేంద్ర, జిల్లా గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.పాపారావు నాయుడు,ఉప గవర్నర్లు డా.దశిక సుబ్బారావు, సూర్యనారాయణరాజు, పూర్వపు గవర్నర్లు కాకరాల వేణుబాబు,డా.పి విజయ భాస్కరరెడ్డి, వేమా కోటేశ్వరరావు, వల్లూరుపల్లి మురళి మోహనరావు,కె.వి.కిషోర్ కుమార్, కొత్తపల్లి రవికుమార్, దామెర రంగారావు, డా. ఎం.వి.రాజు, డా.వి.కె.పంకజాక్షన్,కుటుంబ సభ్యులు డా. స్వర్ణలత కుమార్తె సౌజన్య తదితరులు పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు బి.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభను జిల్లా నాయకులు లేళ్ల వెంకటేశ్వరరావు, నాట్యాచార్య దువ్వి హేమసుందర్ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ మన మధ్యన తిరుగాడిన దైవంగా వారిని కలవాలని,పేదల ఆరోగ్యం కోసం,విద్య కోసం నిరంతరం శ్రమించి వారు నెలకొల్పిన విద్యాలయాలు, వైద్యాలయాలు వారి ఖ్యాతి లియనిజం ఉన్నంత కాలం నిలచి ఉంటుందని కొనియాడారు.

## ఏపీ ఎన్జీవోల సభ్యత్వాల నమోదుకు శ్రీకారం





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఏపీఎన్జీవో ఎన్నికల ప్రక్రియకి మండవల్లి యూనిట్ సభ్యత్వాల నమోదుకు శ్రీకారం చుట్టినట్లు యూనిట్ అధ్యక్షుడు ఎంవి సుబ్బారావు ప్రకటనలో తెలిపారు. ముదినేపల్లి పీహెచ్సీ వద్ద సభ్యతాల నమోదు సూపర్వైజర్ శ్రీనివాసరావు సమీక్షించారు. తొలిరోజు వైద్య సిబ్బంది ,జడ్పీ ఉన్నత పాఠశాల, సచివాలయ సిబ్బంది సభ్యత్వం తీసుకున్నారు.

## శ్రీ గంగానమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు, విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి ముడుపును స్వయంగా శిరస్సుపై ధరించి గంగానమ్మ తల్లి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం అక్కడ ముడుపు కట్టే ప్రక్రియను పూరి చేశారు. ఈసందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ మాట్లాడుతూ తాను అమ్మవారిని పూజిస్తానని, తరచు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుంటానని పేర్కొన్నారు. జాతర మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతి ఏడేళ్లకు ఒకసారి ఎంతో వైభవోపేతంగా నిర్వహించే గంగానమ్మ జాతర కార్యక్రమాన్ని ఏలూరు లోని పలు ప్రాంతాల్లో తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు. ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ సంప్రదాయ బద్ధంగా జాతరను అంతా ఒక్కటై నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జ్యోతి దంపతులు, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గ భవాని శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ నున్న కిషోర్, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు, డివిజన్ మాజీ కార్పొరేటర్ సరిది కృష్ణవేణి,48వ డివిజన్ ఇంచార్జ్ ఆరేపల్లి తిరుపతిరావు, 49వ డివిజన్ ఇంచార్జ్ నెరుసు గంగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల రంగమ్మ,కొమ్మ హుస్సేన్,జాతర కమిటీ సభ్యులు నేరుసు రాంబాబు,మాగంటి హేమ తదితర జాతర కమిటీ సభ్యులు,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఐవిఎఫ్ రాష్ట్ర యువజన సంఘ సహాయ కార్యదర్శిగా పులవర్తి రాంపండు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘంలలో విశేష కృషిచేసిన పులవర్తి వెంకట నాగేశ్వరరావు అలియాస్ రాంపండుకు రాష్ట్ర యువజన సంఘం సహాయ కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోనా శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు అభినయ్ ప్రధాన కార్యదర్శి వంట్ల రామ్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్ (వాసవి పెయింట్స్) ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొర్లేపర రాము, కార్యదర్శి మున్నాసుందర్రావు, కోశాధికారి రమేష్,ఆర్యవైశ్య ప్రముఖులు ఐవిఎఫ్ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## నిరుపేదల మెరుగైన వైద్యానికి సిఎం సహాయ నిధి చేయూత

**మొదటిపేజి తరువాయి**

వ్యక్తంచేశారు, కుటుంబ సభ్యులు తమహర్షాన్ని కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవోయం.శ్రీహరి,డియల్డివో పి.వెంకట రత్నం, తహశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### వాతావరణ హెచ్చరికల దృష్ట్యా వేగవంతంగా ధాన్యం సేకరణ

**మొదటిపేజి తరువాయి**

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, వ్యవసాయాధికారులు, మండల, గ్రామ వ్యవసాయ శాఖసిబ్బంది,రైతుసేవాకేంద్రాలసిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ మోసానికి చెక్ -13 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

**మొదటిపేజి తరువాయి**

అంటూ మోసం చేశారని ఎస్పీ వెల్లడించారు. ఈ సంఘటనపై వెంటనే దర్యాప్తు ప్రారంభించి, గన్నవరం, విజయవాడ ప్రాంతాలలో ప్రత్యేక గాలింపు చర్యలతో నిందితులను పట్టుకున్నామని, రూ.61.35 లక్షల మొత్తాన్ని నగదు,బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేసి తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇందులో రూ.42 లక్షల నగదు,రూ. 19.35 లక్షలు బ్యాంకుల్లో నిలిపివేసినట్లు చెప్పారు. ఇందులో భాగంగా 15 మొబైల్ ఫోన్లు,అంతర్జాతీయ సిమ్ కార్డులు, ల్యాప్‌టాప్‌లు, పాస్‌పోర్టులు, టెలిగ్రామ్ చాట్ రికార్డులు, బ్యాంకు పత్రాలు వంటి కీలకమైన డిజిటల్ సాక్ష్యాలు స్వాధీనం చేసుకున్నారు.

**– అరెస్టు చేసిన నిందితులు –**పుట్టగుంపుల శ్రీనివాస్ చౌదరి (బెంగళూరు), గద్రతి చిన్ని బ్లాండినా, గద్రతి శ్రీకాంత్, పిల్లి వంశీ ప్రసాద్, తమ్మినేని సునీల్ కుమార్ (హైదరాబాద్), మామిడి వెంకట్ రోహిణీ కుమార్, కూరగాయల ఈశ్వర్ (విశాఖపట్నం), కొమ్మినేని అజయ్ (ఖమ్మం), తల్లారి జయచంద్ర కుమార్, మంక ముత్క వేమ నారాయణ ఏ బాబు (అనంతపురం), పెద్దద్దన్న మంజునాథ్ రెడ్డి, పంకల హనుమంత్ రెడ్డి (శ్రీ సత్యసాయి జిల్లా), ములకల రాజేష్ (గుంతకల్) ఉన్నారు. ప్రధాన సూత్రధారి రహతే జె.నయన్ (ముంబై) విదేశాల్లో పరారీలో ఉన్నాడు.

**– ఈ కేసులో కీలక పాత్ర పోషించిన అధికారులు –**భీమవరం టూ టౌన్ సీఐ జి.కాళీచరణ్, టూ టౌన్ సీఐ ఎం.నాగరాజు, రూరల్ సీఐ బి.శ్రీనివాసరావు,
ఆకివీడు సీఐ వి.జగదీశ్వరరావు,తో పాటు ఎస్సైలు రెహమాన్, వంశీ, శ్రీనివాసరావు, రవి వర్మ, నాగరాజు, వారి బృందాలకు ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వీరికి నగదు బహుమతులు అందించారు.

**– జిల్లా ఎస్పీ సూచన –**ఎవరికీ మీ బ్యాంకు వివరాలు, పిన్, ఓటిపి చెప్పకండి. అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కి లేదా పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి” అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులు అంది వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

హక్కులు, శ్రేయస్సును ప్రోత్సహించడం, అందరికీ సమ్మిళిత సమాజం ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పారా క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్రికెట్, 100 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్ నాలుగు విభాగాల్లో పారా అథ్లెట్ల కోసం బాల, బాలికలకు క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ బధిర పాఠశాలల నుండి సుమారు 80 మంది బాల, బాలికలు పారా క్రీడల నందు పోటీ పడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ అధికారి ఎం.మోహన్‌దాస్,డిఎన్ఆర్ కళాశాల విసి గోకరాజు పాండు రంగరాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ, రామకృష్ణం రాజు,పిడి బి.వి నరసింహారాజు, ఫిట్ జోన్ జిమ్ నిర్వాహకులు దాసరి చందు,వికలాంగుల సంక్షేమసంఘం అధ్యక్షులు కందుల సురేష్, పశ్చిమగోదావరి జిల్లా విజువల్లి చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే.బాలాజీ, విజ్ఞాన వేదిక అధ్యక్షులు అల్లుశ్రీనివాస్, బధిర బాల, బాలికలు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి :

## ఏఐసీసీ పరిశీలకులు ప్రవీణ్ దావర్



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** సమ సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కుల,మత, ప్రాంతీయ బేధాలు లేకుండా భారత రాజ్యాంగాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రటరీ పశ్చిమగోదావరి జిల్లా అబ్జర్వ్ వైజర్ కెప్టెన్ ప్రవీణ్ దావార్ పేర్కొన్నారు. మండలంలో రేపల్లివాడ రోటరీ ఫంక్షన్ హాల్ వద్ద గురువారం పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి విజయ భాస్కర్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రవీణ్ ధవార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ పేరుతో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న మోడీని, మోడీ ప్రభుత్వాన్ని ప్రాంతీయ పార్టీలైన చంద్రబాబు కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోడీకి మద్దతు పలుకుతున్నారు అని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిన చరిత్ర బిజెపి ఖాతాలో వేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగ రచయితను అంబేద్కర్ ని అవమానిస్తున్న మోడీకి కొమ్ము కాయటం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి టి.కుమారి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కునపాము రాజరత్నం, జిల్లా సెక్రెటరీ పొన్నా రామచంద్రరావు,గౌతు సత్యేంద్ర బాబు,మద్దుకూరి బుచ్చిరాజు, పోలవరం మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తోలేటి రఘుబాబు, పాలి శ్రీను, ముప్పిడి కనిష్ట,ఏడు మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మండలంలోని తడికలపూడి తెలుగు మహిళా ప్రాంగణంలో వివిధ కోర్సులలో శిక్షణ పొందిన వారికి గురువారం సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. ఎన్టీఆర్ తెలుగు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డా.జుబేదా పర్వీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బ్యూటీ షియన్, టైలరింగ్, ,హ్యాండ్ ఎంబ్రాయిడరీ లో ట్రైనింగ్ అయిన 93 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమ నిర్వహణ బడ్జెట్ మంజూరు చేసినట్టు పర్వీన్ తెలిపారు. మహిళా ప్రాంగణం సిబ్బంది పాల్గొన్నారు.

## విజయకేతనం పుస్తకాలు అందజేత



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యర్థులకు విజయ కేతనం బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు జెడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి శ్యాముల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని తద్వారా పాఠశాలకు గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లావ్యాప్తంగా 33 వేలు మంది విద్యార్థులకు ఈ విజయకేతనం పుస్తకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు, ఘంట శ్రీనివాసరావు, ఏపూరికిషోర్, ఆచంట సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు. డొక్కా సీతమ్మమధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుంది అన్నారు.

## జాగృతి పాఠశాలలో దక్షిణ భారత్ హిందీ సర్టిఫికెట్ మహోత్సవం



**కైకలూరు,మేజర్ న్యూస్** : దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన ప్రాథమిక మాధ్యమం పరీక్షల్లో పాల్గొన్న 39 మంది విద్యార్థులకు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణతులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పానేం జయ కిషోర్ బాబు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ,ఉపాధ్యాయులను అభినందించారు.జయ కిషోర్ బాబు మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యతను గురించి వివరించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి వివిధ పోటీ పరీక్షలలో మరియు ప్రతిభా పరీక్షలలో పాల్గొన్నారు. వ్యక్తిగత ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిషప్‌గా పాస్టర్ ప్రభుదేవా



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీకి చెందిన పాస్టర్ చింతా ప్రభుదేవాకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన గ్లోబల్ ఏవాంజెలికల్ మిషన్ బిషప్ గా పదోన్నతి కల్పించింది. ఇటీవల చెన్నైలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మోడరేట్ జాన్ వెస్లీ, ప్రొసీడింగ్ బిషప్, మోడరేట్ ఎం ఫ్రాన్సిస్ లు సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. భారత్, అమెరికాలకు చెందిన ఈ సంస్థ ద్వారా బిషప్ పొందటం ఎంతో గర్వకారణం అని పలువురు పాస్టర్లు అంటున్నారు. ఇదిఇలా ఉండగా 17 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ రుస్తుం బాధలో ఎక్లేసియా చర్చిని ప్రారంభించారు.పేద విద్యార్థులకు పుస్తకాలు, ఫీజులు, సైకిళ్లు, వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సేవ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుదేవా తెలిపారు. నిర్మాణంలో ఉన్న అనేక దేవాలయాలకు తన వంతు సహకారం అందించినట్లు ఆయన తెలిపారు.పాస్టర్ ప్రభుదేవా సేవా కార్యక్రమాలకు తగిన గుర్తింపు లభించిందని, బిషప్‌గా పదోన్నతి పొందటం అదృష్టమని ప్రభుదేవాను పలువురు ప్రశంసించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే



**కైకలూరు,మేజర్ న్యూస్:** స్థానిక కైకలూరు కోరుకోల్లు రోడ్ సెంటర్ కుడలిలో ఉన్న శ్రీ మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహాం వద్ద అయన 135 వర్ధంతి కార్యక్రమం నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా గోపి అధ్యకతన బిసినాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్స్ పంచారు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగునేని వరప్రసాద్ మాట్లాడుతూ ఆడవారు చదుకోవడమే మహాపాపంగా భావించే ఆ రోజుల్లో 1848 లోనే బాలికల విధ్యకోసం పూణేలో మొదటి పాఠశాలను స్థాపించారు.అయన సతీమణి. సావిత్రి బాయి పూలే ఆ పాఠశాలలో మొదటి ఉపాధ్యాయురాలుగా నియమించారని అన్నారు.

పూలా రామచంద్రరావు (రాజీ) మాట్లాడుతూ మహత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష ,అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం కృషి చేసారని వెనుక బడిన ,అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చారని అన్నారు. ముఖ్య అతిథి రాష్ట్ర బిసి నాయకులు బురుగుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక సేవ ,అట్టడుగు కులలా ప్రజలలో విద్యను ప్రోత్సాహించడానికి 1873 సెప్టెంబర్ 24 న సత్యశోదక్ సమాజ్ ను స్థాపించిన మహత్ముడు జ్యోతిరావు పూలే అని శ్రీనివాస్ కొనియాడారుఈ కార్యక్రమంలో తుపాకుల సోమాచారి. బోయిన రామకృష్ణ. కట్టా నాగరాజు.బోల్లా శ్యామలరావు. జక్కుల విజయ్ కుమార్. వేగిరెడ్డి సురేష్. బెల్లాని శ్యామలరావు. బెల్లాని విజయ్ కుమార్ (బంగారం) ఆటో యూనియన్ వర్కర్స్,బిసి నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు



**భీమడోలు,మేజర్ స్యూస్** : బాల్య వివాహాలు వద్దు– నిర్ణీత వయసు వచ్చిన తర్వాత వివాహాలు ముద్దు' అంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి పేర్కొన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు కోసం రూపొందించిన బాల్య వివాహ ముక్త్ భారత్ పదకపు ప్రచార గోడపత్రికను మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ సభ్యులు అధికారి గురువారం ఆవిష్కరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎమ్మెస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని, సహకరించాలని కోరారు. కార్యక్రమంలో క్రాఫ్ట్ డైరెక్టర్ రవి,ఐసిడిఎస్ ప్రాజెక్టు పర్యవేక్షకులు రూప,నూర్జహాన్ బేగం ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి శర్మ పాల్గొన్నారు.

# ఏలేటిపాడు సొసైటీ సేవలు ఆదర్శనీయం





**- రైస్ మిల్లు డ్రైయర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి**

**ఇరగవరం,మేజర్ న్యూస్** : రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్న ఇరగవరం మండలం ఏలేటిపాడు సొసైటీ జిల్లాలోని ఇతర సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం ఏలేటిపాడు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైస్ మిల్లులోని డ్రైయర్ ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఏ సొసైటీ చేయలేని విధంగా ఏలేటిపాడు సొసైటీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ రైతులకు సేవలు అందిస్తోందని చెప్పారు. రైస్‌మిల్లు,పెట్రోల్‌బంకు,సూపర్ మార్కెట్, పాలకేంద్రం ఇలాఎన్నో రకాల వాణిజ్య వ్యాపారాలు కొనసాగిస్తూ రైతులకు ఉపయోగపడేలా కృషి చేస్తోందని అన్నారు.విశ్వేశ్వరరెడ్డి సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ సొసైటీను విస్తరించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వపరంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. రాబోయే రోజుల్లో సైతం ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఏలేటిపాడు,ఐతంపూడి, పేకేరు గ్రామాలకు చెందిన రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రాబోయే 2029 ఎన్నికల్లో మరోసారికూటమి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలో తీసుకురావడానికి రైతులు కృషి చేయాలని కోరారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన వంతు సహకారం అందించేందుకు అందుబాటులో ఉంటానని అనలేదు రాధాకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విశాఖలో మత్స్యకారుల సమస్యలు తెలుసుకున్న కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**విశాఖపట్నం / నరసాపురం, మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తఆదేశం మేరకు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు గురువారం విశాఖపట్నం జిల్లామత్స్యకార ప్రాంతంలో పర్యటించారు.ఫిషింగ్ హార్బర్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న మత్స్యకారులు, మత్స్యకార మహిళలుతో సమావేశం అయ్యి వారి సమస్యలను తెలుసుకున్నారు. చేపల వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సాయం లోను రూపంలో ఇప్పించాలని, ఎండి చేపలు డ్రై చేసుకోవటానికి ప్లాట్‌ఫార్మ్ కట్టించాలని వాళ్లు ఉండటానికి ఎండు చేపలు స్టోర్ చేసుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి మజ్జిరేవలి ఆశ జ్యోతి, సొసైటీ ప్రెసిడెంట్ పాలెపు మంగమ్మ, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గనగల్ల గరగయ్య, ఫిషింగ్ బోటు అసోసియేషన్ ప్రెసిడెంట్ మైలపల్లి లక్ష్మణరావు, చింతకాయల బంగారయ్య, గనగల్ల రాజేష్, ఏపీ అసోసియేషన్ మెకానిజెడ్ సెక్రెటరీ సిరాం రామారావు, ఏపీ మేకనైజర్ సెక్రెటరీ మున్నం బాలాజీ, మైలపల్లి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు వెన్నుముక కూటమి ప్రభుత్వం



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** రైతన్నలకు కూటమి ప్రభుత్వం వెన్నెముక లాంటిది శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు మండలంలోని తిరుమల పాలెం గ్రామంలో సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి గంగాధరరావు రైతుఅన్న -మీకోసం కార్యక్రమంలో పాల్గొనికూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 2వ విడత డబ్బుకు రైతుల ఖాతాలలో జమ చేసినందుకు ,రైతులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామఉద్యానవన అధికారి సత్యప్రసాద్, గ్రామ పార్టీ కార్యదర్శి గుంపుల లక్ష్మణ రావు, వార్డు సభ్యులు మధు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కష్టాలు తీర్చిన మంత్రి రామానాయుడు



**- బూరుగుపల్లిలో రూ.9 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం**

**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో తొమ్మిది లక్షలతో 33 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూటమి నాయకులు గురువారం ప్రారంభించారు.దీర్ఘకాలికంగా గ్రామస్తులు విద్యుత్‌లో వోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారు. సాధారణ రోజుల్లో సైతం ఫ్యాన్లు సరిగా తిరగవు, లైట్లు వెలగని పరిస్థితి. వేసవికాలంలో మరి దుర్భరం. గత వైసిపి ప్రభుత్వంలో నాయకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు బోనం నాని, ప్రజలు కలిసి తమ సమస్యను మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు.

ఆయన విద్యుత్ సమస్యను తీర్చేలా విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చారు.ఈ సందర్భంగా యలమంచిలి మండల టిడిపి అధ్యక్షుడు మామిడి శెట్టి పెద్దిరాజు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామస్తుల విద్యుత్ సమస్య తీరిందన్నారు.మండలంలో 32 గ్రామాల్లోనూ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు జరిగాయని, ఇంత పెద్ద ఎత్తున పనులు జరిగాయి అంటే ప్రజల బాధలు తెలిసిన మంత్రి రామానాయుడుకే సాధ్యమన్నారు.మాజీ జెడ్పిటిసి బోనం నాని మాట్లాడుతూ గ్రామ ప్రజలు అడిగిన వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు త్రీఫేస్ ఏర్పాటు చేసినందుకు మంత్రి రామానాయుడుకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలి : ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్ న్యూస్** : పట్టణంలోని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా తయారు చేసిన విజయ కేతనం పుస్తకాన్ని శాసన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా ప్రణాళిక బద్ధంగా చదువుకొని ప్రతి ఒక్కరు మంచి మార్కులతో రాణించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. మీకోసం మన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ మీకు అందించే యూనిఫామ్, మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు అలాగే. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల కొరత లేకుండా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించే దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు.మీరందరూ చదువులో రాణించాలని తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని అన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు విజయకేతనం పుస్తకాలు పంపిణీ



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** మండలంలోని తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం,డీసీఈబి చైర్మన్ అ ం ు ు న ట ు వ ం టి అంగులూరి సర్వేశ్వరరావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక నిపుణులతో రూపొందించిన విజయకేతనం పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి కడిమి రమేష్, సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, తడికలపూడి కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూతా బాలాజీ కుమార్, మాజీ సర్పంచ్ మెరుగు సుందరావు, నందిగం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ విజయకేతనం పుస్తకం విద్యార్థులు సద్వినియోగించుకుని పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

## పేదలకు జీవించే హక్కు కల్పించిన రాజ్యాంగం

**- సీనియర్ న్యాయవాది చదలవాడ జ్ఞాన ప్రకాష్**



**నరసాపురం, మేజర్ న్యూస్** : తల్లిదండ్రులు జీవితాన్ని ఇస్తే, భారత రాజ్యాంగం పేదలకు, బలహీన వర్గాలకు జీవించే హక్కు కల్పించిందని సీనియర్ న్యాయవాది చదలవాడ జ్ఞాన ప్రకాష్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఎస్ఎన్ఎస్ మున్సిపల్ హైస్కూల్లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజు అధ్యక్షత వహించారు. సభలో జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహోన్నతమైనదని, అటువంటి రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ కు భారతజాతి రుణపడి ఉంటుందని అన్నారు. ఈసందర్భంగా హై స్కూల్ పూర్వ విద్యార్థి,ఆశా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కలిగితి రాజబాబు హై స్కూల్‌కు ఆడియో సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జాన్ ప్రభాకర్, పుష్పరాజ్యం లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# 18 నెలలుగా మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం





**- వైస్ చైర్మన్ కొత్తపల్లి ధ్వజం - నేటికి సమావేశం వాయిదా**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ అధ్యక్షతన గురువారం ప్రారంభమయ్యింది. ఎజెండా చదవకముందు కౌన్సిలర్‌గా పనిచేసి ఇటీవల మరణించిన బోసారపు రాఘవమ్మ కు నివాళులర్పించారు. ఇటీవల వచ్చిన తుఫానులో పట్టణంలో ఎంత నష్టం జరిగింది.

అధికారులు ఎవరైనా అంచనాలు వేశారా అంటూ పలువురు కౌన్సిలర్లు సభ దృష్టిలో పెట్టారు.గత 18 నెలలుగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఏమీ జరగటంలేదని, మెజార్టీ సభ్యులు ఉన్నప్పటికీ, జనరల్ పండ్ కూడా అందుబాటులో ఉన్నప్పటికీ పనులు ఎందుకు చేయలేకపోతున్నారని వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని నిలదీశారు. సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలన్నారు.గత నెలలో సమావేశం కూడా వెయ్యకపోవడానికి కారణాలు చెప్పాలని ఆయన నిలదీశారు. తుఫానులో స్థానిక 12వ వార్డులో పడిపోయిన చెట్లను అధికారులు నరికించారని, ఆకలప ఏమయింది అంటూ కౌన్సిలర్ సఖినేటిపల్లి సురేష్ వాదించారు. సుమారు 10లక్షల విలువచేసే ఆ కలప ఎక్కడ ఉన్నది. చెప్పాలని భీష్మించారు. మరో కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పసుపులేటి రత్నమాల చైర్ పర్సన్‌గా ఉండగా అన్ని వార్డులలోను అభివృద్ధి జరిగిందని ఈ కౌన్సిల్‌లో కొన్ని వార్డులలో మాత్రమే పనులు చేస్తున్నారని విమర్శించారు.

కౌన్సిలర్ అడిదల శ్యామల మాట్లాడుతూ తుఫానులో జరిగిన నష్టాన్ని అంచనా వేయటంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.

చెట్లు నరికిన కలప ఎక్కడున్నది చేర్చాలని పలువురు కౌన్సిలర్లు పట్టుపట్టారు. 24 గంటల్లో నివేదిక ఇస్తామని కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. దీంతో సభను శుక్రవారం మధ్యాహ్నంకు వాయిదా వేశారు. పలు విషయాలపై జనసేన, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. కోటిపల్లి సురేష్,సి హ్రాకాంతమ్మ, పాలూరి బాబ్జి తదితరులు మాట్లాడారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- వట్లూరు బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీ**

**- విద్యార్థినులతో కలిసి పాఠశాల క్యాంటీన్‌లో భోజనం చేసిన పుట్టా మహేష్**





**పెదపాడు,మేజర్‌న్యూస్:** వట్లూరు బాలికల గురుకుల పాఠశాలను గురువారం మధ్యాహ్నం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. భోజనశాలను తనిఖీ చేసిన ఎంపీ వసతి సౌకర్యాలు, ఆహార పదార్థాల మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఎంపీ, కాసేపు విద్యార్థినులతో ముచ్చటించారు. గురుకుల పాఠశాలను పరిశుభ్రంగా, అన్ని సౌకర్యాలతో, ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న వార్డెన్ ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా, సత్ప్రవర్తనతో తీర్చి దిద్దాల్సిందిగా అధ్యాపకులకు సూచించిన ఎంపీ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార్డెన్ కు ఇతర సిబ్బందికి హామీ ఇచ్చారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన విప్ నాయకర్




**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు), టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, అపిటికో లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో 32 మంది లేసు హస్తకళా మహిళలకు ఇంప్రూవ్డ్ టూల్కిట్స్ కుట్టు మెషీన్ లను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అందజేశారు. గురువారం మండలంలోని వేములదీవి గ్రామంలోజరిగినఈ కార్యక్రమం లో మంతెన రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, డాక్టర్ సిరిగినీది రాజ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమాన్నారాయణలు పాల్గొన్నారు.బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఈ మెషీన్లు ఉపయోగించి లేస్ అల్లే మహిళలు తమ ఉత్పత్తుల నాణ్యత పెంచుకోవాలి అని తద్వారా లేస్ ఉత్పత్తులకు మంచి రేటు పొంది ఆదాయం పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అపిటికో డైరెక్టర్ పీడీ సుధీర్ కుమార్ , ఐవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భేషుగ్గా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం : ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విజయకేతనం పుస్తక ఆవిష్కరణ తర్వాత విద్యార్థులకు వడ్డించే భోజనం సిద్ధమవుటంతో వెంటనే శాసనసభ్యులు కిచెన్ షెడ్యూల్లోకి వెళ్లి శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం వంట తీరు రుచి అలాగే అక్కడ వంట షెడ్డు పరిశుభ్రత వంట చేసే వారి పనితీరు ఏ విధంగా ఉంది అనేది పరిశీలించడానికి వెళ్ళిన శాసనసభ్యులు అక్కడ ఉన్న పరిస్థితులు చూసి చాలా సంతోషపడ్డారు.

అలాగే మధ్యాహ్న భోజనాన్ని తాను కూడా తిని సంతృప్తి వ్యక్తం చేశారు వంట చేసిన వారిని ప్రశంసించారు ,రైస్ క్వాలిటీ ,కూరల రుచి చాలా చక్కగా ఉందని, అలాగే ఎప్పుడూ కూడా విద్యార్థులకు రుచికరమైన భోజనాన్నిఅందించడంలో వెనకడుగు వేయొద్దని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీల అమలే తమ ప్రాధాన్యత : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే తమ ముఖ్య కర్తవ్యం అని పోల వరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. గురువారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పోలవరం నియోజక వర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.అనంతరం జీలుగుమిల్లి గ్రామంలో జరిగిన ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయనకు స్థానికులు సమస్యలను తెలిపి వినతులు సమర్పించారు.ప్రజల నుండి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖాధికారులతో చర్చించి తక్షణమే పరిష్కరించాలం టూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుమాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలే తమ ప్రాధాన్యం అన్నారు. ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకొని పరిష్కారం దిశగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, తమ్మన సాంబశివరావు, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 1న జరిగే సిఎం ఉంగుటూరు పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అధికారులతో జిల్లా కలక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డిసెంబర్,1వ తేదీన ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డిసెంబర్,1వ తేదీన ఉంగుటూరు మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారని, అందుకు సంబంధించి ఆయా ప్రదేశాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి వర్యులు డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ,బంగారు కుటుంబాలను కలిసి,మార్గదర్శకులతో సమావేశమయ్యే అవకాశం ఉందని, అనంతరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు.గొల్లగూడెం, గోపీనాథ పట్నంలలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు

.హెలిపాడ్, సభాస్థలి ప్రాంతాలను అధికారులు పరిశీలించి, ఏర్పాట్లకు అనువైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని, వాటిని ఆమోదం కోసం ముఖ్య మంత్రి కార్యాల యానికి పంపవలసి ఉంటుందని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు బోర్డు సిబ్బందికి,వ్యాపార ప్రతినిధులకు సత్కారం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** 1వ వేలం కేంద్రంలో గురువారం 18 .46 మి.కేజీల వర్జీనియా పొగాకు అమ్మకాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్తానిక రైతుసంఘం వారు పొగాకు బోర్డు సిబ్బందిని, వ్యాపార ప్రతినిధులను,ముఠా వారిని ఘనంగా సత్కరించారు. సరాసరి ధర 299.84,గరిష్ట 446, కనిష్ట 50.ఈ సమావేశానికి ఎస్ శ్రీహరి,బోర్డు సిబ్బంది,రైతు నాయకులు పరిమి రాంబాబు,వామిశెట్టి హరిబాబు,కరాటం రెడ్డిబాబు,అల్లూరి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విఎస్ఎస్ కటింగ్ ఆర్డర్ ఇవ్వాలి




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా అటవీ శాఖ అధికారి డి ఎఫ్ ఓ సంజీవరెడ్డి కి వినతి పత్రం అందించిన హైందవవారి గూడెం విఎస్ఎస్ కమిటీ సభ్యులు బుట్టాయిగూడెం మండలం పైదావారిగూడెం విఎస్ఎస్ కటింగ్ సభ్యులు గొడ్డ గౌరమ్మ మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా రెండు కటింగులు జరగవలసిన ఇప్పటివరకు ఆర్డర్ ఇవ్వకపోవడం సరికాదని తక్షణమే అధికారులు స్పందించిశ ఆర్డర్ వెంటనే ఇవ్వాలని కోరారు. జంగారెడ్డి గూడెం రేంజర్ కార్యాలయంలో వినతి పత్రం అధికారులకు అందజేశారు. అనంతరం పైదా రామలక్ష్మి పత్రికల ఉద్దేశించి మాట్లాడుతూ 2022-23 సంవత్సరాలలో కటింగ్ ఆర్డర్ ఇవ్వాల్సి నుండి ఫారెస్టర్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు కటింగ్ ఆర్డర్ ఇవ్వలేదని ఒక పక్కన ఎదిగిన కలపని దొంగలు దోచుకెలుతున్నారని ఫారెస్ట్ అధికారులు కటింగ్ ఆర్డర్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే ఫారెస్ట్ అధికారులు చాటింగ్ జరిగేలా చర్యలు తీసుకొని అన్నారు. పైదావారిగూడెం విఎస్ఎస్ కమిటీ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పైదా రాము,వెంకయ్యమ్మ, పైన సింగరాజు ,వసంతరావు, వెంకట్, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఊరేగింపు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని రాళ్లగుంట గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహొత్సవాన్ని గంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైభవముగా నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ వల్లి దేవి సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు ను ఉంచి గ్రామ పురవీధులలో ఊరేగింపును నిర్వహించారు. భక్తులు పాల్గొని టెంకాయలు సమర్పించి ఆర్తల అందించారు.

## పాల్ ల్యాబ్ విద్యార్థుల పాలిట ఒక వరం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్‌ను రాష్ట్ర పరిశీలకులు బి. కిషోర్ బాబు జిల్లా సమగ్ర శిక్ష ఏ.ఎం.ఓ. చంద్రశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిఫికేషన్ పనులను, మెటీరియల్ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్ ల్యాబ్ విద్యార్థుల పాలిట ఒక వరమని,దీన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారా విద్యార్థులు తరగతికి తగిన సామర్థ్యాలు అందుకోగలరని, దాని కొరకు దాని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సమగ్ర శిక్ష ఏ ఎం ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాల్ ల్యాబ్ ద్వారా పాఠశాలకు 30 ట్యాబ్లు,హెడ్ ఫోన్స్ తదితర మెటీరియల్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఉంగరాల నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటనరేంద్ర,రవీంద్ర, ప్రసాద్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసి అధ్యక్షుడి ఎన్నిక కోసం పరిశీలకుడి సమావేశం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డీసీసీ ప్రెసిడెంట్ నియామకం కొరకు సమావేశం జరిగింది, సమావేశానికి ఏఐసీసీ మెంబర్ పంజాబ్ రాష్ట్ర మాజీ ఎంపీ జస్ బీర్ సింగ్ గిల్ పార్టీ పరిశీలకుడుగా వచ్చారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ సందర్భంగా సింగ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని అన్నారు, అనునిత్యం ప్రజలతో మమేకమై పనిచేసే వచ్చే ఎన్నికలకు గ్రామాలలో కమిటీలు నిర్మించి మరింత ప్రతిష్టాత్మకంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు ముఖ్యంగా పట్టణ కాంగ్రెస్ అద్జక్షులు. గోగులమండ భాస్కరరావు, కో.ఆర్డినేటర్, కొర్రగింజల హరికిరణ్, కి.అర్జునరావు, యు.శివాజీ. పి హరీకుమార్ రాజు, డాక్టర్ వై నామగిరి, ముడకల గోపాలరావు,కి. ప్రభుదాసు, ధర్మేంద్రాకుమార్, షేక్ మహబూబ్ జానీ, బెన్నీపాల్, గోడి మోహనరావు, బొలిశెట్టి భానుప్రకాష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సేవలు వినియోగించుకోవాలి



**భీమడోలుమేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( గ్రామీణ) పథకం సేవలను వినియోగించు కోవాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం గృహ నిర్మాణ సంస్థ సహాయ ఇంజనీర్ చైతన్య ఆధ్వర్యంలో సచివాలయాల్లో పనిచేసే ఇంజనీరింగ్ సహాయకులకు,భీమడోలు కార్యాలయ అధికారులు సిబ్బందికి పథకాన్ని వేగవంతంగా అమలు చేసేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇదే క్రమంలో వీరు సమాచార హక్కు చట్టం- 2005పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాస్తవాలను ఫిర్యాదుదారులకు సత్వరమే తెలియజేసేందుకు తీసుకునే చర్యలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. గృహ నిర్మాణ సంస్థ భీమడోలు సహాయ ఇంజనీర్ చైతన్య మాట్లాడుతూ, పథకపు లబ్ధి కోసం ఇంతవరకు 191 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు నిర్ణీత గడువు నవంబర్ 30 లోగ అర్హులైన ఇతర లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా చైతన్య పరచాలని కోరారు.

## కాజలో ముగిసిన సువార్త సభలు



**యలమంచిలి,మేజర్ న్యూస్:** గత మూడు మండలంలోని కాజ( పడమర) గ్రామంలో నిర్వహించిన పరిశుద్ధాత్మ సువార్త సభలు గురువారం రాత్రి తో ముగు శాయి. దైవజనులు సవరపు సన్నీ జోసెఫ్ ద కింగ్ చర్చ్ ( హైదరాబాద్ ), ఉజ్జీవ ప్రసంగీకులు అపోస్తులు జయరాజ్ నిస్సి మినిస్ట్రీస్ (నిర్మల్ ) దైవ వర్తమానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు విప్పర్తి రామారావు, వీ. జి.రాజు, కలిగితి పౌల్, సభల కన్వీనర్ కదలి మధు సంఘ పెద్దలు యూత్ స్త్రీల సమాజం పాల్గొన్నారు.

## ఏలూరులో ఓషియన్ ట్రావెల్స్ ప్రారంభోత్సవం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్.ఆర్.పేట యార్లగడ్డ జగన్మోహన్ రావు వీధిలో ఓషియన్ లగ్జరీ ట్రావెల్ కంపెనీ సురేష్ (ప్రమోషన్ డైరెక్టర్, సింగపూర్) ఘనంగా ప్రారంభించారు. ఈ ఓషియన్ లగ్జరీ ట్రావెల్ కంపెనీ యూరప్ దేశంలో బాగా విస్తరించిందని, మన దేశంలో ఇది రెండవ బ్రాంచ్ గా విజయ్ కృష్ణ ద్వారా కార్యాలయం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. మనదేశంలో మొదటిది పాండిచేరి లో, 2వది ఏలూరులో ప్రారంభించిన బ్రాంచ్ అని తెలిపారు. ఎషియన్ కంట్రీలలో 8 కంట్రీలలో దిగ్విజయంగా నడపబడుతున్నాయని. మన కంట్రీలో 9వ కంపెని గా ప్రారంభించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి సగటు మనిషికి ఎంతో ఖరీదైన ప్రయాణం కుటుంబ సభ్యులతో చేయాలని ఉంటుందని అన్నారు. కార్యక్రమం పర్యవేక్షణ ఏలూరు జిల్లా ఇంచార్జ్ మేనేజర్ కె.విజయకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కృష్ణపాటి రఘునాథ రెడ్డి, ఫ్రాంజైస్ ఏపీ స్టేట్,మోహన్ కృష్ణ , ఫ్రాంజైస్ తమిళనాడు స్టేట్, ఎం.అనిల్ కుమార్,పి.కాలేశ్వరరావు,ఎండి భాష ,మంజుల, వెంకటేశ్వం రావు, సవరపు.రాజు,బుజ్జి,డేవిడ్ రత్నం,బోస్, సత్యనారాయణ, మోహన్ రావు,గాబ్రియల్, రాజేష్ , అవినాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## 3న ప.గో.జిల్లా ఎన్‌జిఓల కమిటీలకు ఎన్నికలు

**- ఉమ్మడి జిల్లా ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రస్తుతానికి ఉమ్మడి జిల్లా పరిధిలో వుందని, జిల్లాల విభజన కార్యక్రమంలో భాగంగా. పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న ఆరు తాలుకా యూనిట్ ఎన్నికల నిర్వహించుటకు అడ్ హక్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 3 వ తారీఖున నిర్వహిస్తున్నామని,రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్. ప్రధాన కార్యదర్శి డివి రమణ హాజరవుతారని తెలిపారు. ఈ అడ్ హాక్ కమిటీ కి భీమవరం ట్రెజరీలో పని చేస్తున్న యు.పాండురంగారావు వ్యవహరించి ఎన్నికల ప్రక్రియ జరుపుతారని శ్రీనివాస్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనుమరెడ్డి శ్రీనివాస్.. ఉమ్మడి జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు.. అన్ని యూనిట్ల అధ్యక్ష,కార్యదర్సులు. పెన్షనర్ల సంఘం నాయకులు కె.కామ రాజు ఇతర డిపార్ట్మెంట్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు 500 గజాల స్థలం కేటాయింపు



– స్థలం దానం చేసిన చలంచర్ల మురళి, జ్యోతి,చలంచర్ల హరిప్రసాద్, సౌమ్య

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ తాడేపల్లిగూడెం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు చలంచర్ల మురళి ఇంటికి స్నేహపూర్వకంగా అల్పాహారానికి వెళ్ళినప్పుడు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిర్మాణానికి 500 గజాల స్థలం తనవంతు తాను విరాళంగా ఇస్తున్నట్టు తెలియజేశారు. ఈ క్రమంలో అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలియజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అని 1981లో 11 మందితో ఏర్పాటు అయిన ఈ సంస్థ లక్ష మంది సభ్యులు, 32 వాసవి జిల్లాలు, 2000 క్లబ్బులు 35 జిల్లాలలో కోట్లాది రూపాయలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దేశంలో వాళ్ళు ముఖ్య పట్టణాలలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు శాశ్వత ప్రణాళికాబద్ధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. ఆర్యవైశ్యులకు ఉపకరించే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సుమారు కోటి రూపాయలు విలువైన 500 గజాల స్థలాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు విరాళం అందించారని మార్చిలో శంకుస్థాపన చేసి డిసెంబర్లో పూర్తి చేయగలమని తెలియజేశారు. అనంతరం చలంచర్ల మురళి, జ్యోతి, చలంచర్ల హరిప్రసాద్, సౌమ్య దంపతులను రామకృష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నున్న సుందరం,మండ బ్రహ్మాజీ,సన్నిధి సూర్యనారాయణమూర్తి, ఆలపాటి చిన్న, మానేపల్లి సుబ్రహ్మణ్యం, పాలపాటి అచ్యుతలక్ష్మి,రుక్మిణి,ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వాసవి మాతకు బంగారపు చీర ఏర్పాటుకు తమ వంతు తాము విరాళం అందిస్తామని తెలియజేశారు తెలియజేశారు.

## ఆడపా వారి వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**దమ్మపేట /కామవరపుకోట, మేజర్న్యూస్:** తెలంగాణలోని దమ్మపేట మండలంలోని మందలపల్లి జంక్షన్ సమీపంలో అడపా వారి వివాహ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందడి చేశారు. గ్రామానికి చెందిన ఆడపా నాగబాబు, మాలతి దంపతుల కుమారుడు సాయి వెంకట సీతారామ్ చౌదరి వివాహం ఏపీలోని కామవరపుకోట మండలం పాతూరు గ్రామానికి చెందిన గంగాభవానీ దంపతుల వివాహం బుధవారం రాత్రి జరిగింది. ఈ క్రమంలోనే గురువారం ఆడపా వారి స్వగృహంలో జరిగిన రిసెప్షన్‌కు హాజరైన మంత్రి తుమ్మల నూతన దంపతులను ఆశీర్వదించారు. మంత్రి తుమ్మల వెంట గ్రామానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ



**పెనుగొండ, మేజర్ న్యూస్** : ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటోందని పెనుగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ తెలిపారు. పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జిల్లా,మండల స్థాయిలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం, శాంపిల్స్, నిల్వ, రవాణా వంటి ప్రక్రియలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని పూర్తిగా వడకట్టినది, తేమ నియంత్రితమైనదిగా తీసుకురావాలని సూచించారు. నాణ్యమైన ధాన్యానికి న్యాయమైన కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణకాంత్, జనసేన నాయకులు సుబ్బరాజు, నీటి సంఘ సభ్యుడు ఎర్రంశెట్టి సుబ్బరాజు, స్థానిక రైతులు వడాల మురళీకృష్ణ, కర్రీ శ్రీనివాసరావు, గ్రామ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## మురుగునీటి వ్యవస్థను క్రమబద్ధీకరించాలి

: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** పట్టణంలో మురుగు నీటి పారుదల సాఫీగా జరిగేవిధంగా డ్రైనేజీల నిర్వహణను మెరుగు పరుస్తామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో డ్రైనేజీ, పారిశుద్ధ్య నిర్వహణను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ అవుట్లెట్లు సరిగా లేకపోవడంతో మురికినీటి ప్రవాహం సరిగా జరగడం లేదని,అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించకూడదని, ప్రజారోగ్య పరిరక్షణకు అందరూ సహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్వేర్ రామకృష్ణ, ఎమ్మార్వో, సునీల్ కుమార్, ఏసిటీ సీతారాం, ఎం.ఈ వెంకటరమణ మున్సిపల్ టిపిఓ జగదీష్, చాపల రమేష్, అడ్డగర్ల సురేష్, మద్దాల మణికుమార్ పైబోయిన వెంకటరమణయ్య రామశెట్టి సురేష్, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ




**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలంలో ఉపాధి హామీలో 2024-25 లో సుమారు రూ.5 కోట్ల విలువైన 850 పనులు చేపట్టటం జరిగింది.వీటిపై సామాజిక తనిఖీ నిర్వహించారు.వార్షిక సామాజిక తనిఖీ సంబంధించి వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఏపీడీ మల్లికార్జునరావు, ఎంపిడివో టి.సూర్య నారాయణ మూర్తి, వివిధ శాఖల ఇంజనీర్లు ,అందరు పంచాయతీ కార్యదర్శులు, మండల ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.

## ఎస్సీ,ఎస్టీలపై దాడుల కేసుల విచారణ వేగవంతం చేయాలి



– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్ న్యూస్:** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలోజిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యులు కేసిహెచ్ పెద్దిరాజు, ఎం.నరేష్, కె.రాజశేఖర్, కొల్లు దొరబాబు, జగపతిరామయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన దాడులకు సంబంధించి నమోదైన కేసులపై విచారణ వేగవంతం చేయాలన్నారు. ముందుగా గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న కార్యాచరణ పై సమీక్షించారు. కమిటీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ 2024 నుండి మే 2025 వరకు బాధితులకు 1,85,75,000 మోనిటరీ రిలీఫ్ కింద చెల్లించడం జరిగింది అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్, చార్జ్ షీట్ నమోదులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీఎస్పీ లను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టి అట్రాసిటీస్ సంబంధించి మే,2025 నుండి అక్టోబర్ 2025 వరకు నరసాపురం సబ్ డివిజన్లో 2, భీమవరం సబ్ డివిజన్లో 4, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్లో 8 కేసులు మొత్తం 14 కేసులు నమోదయ్యాయి అన్నారు. సంబంధిత కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ దశలో 6,25,000, చార్జి షీట్ దశలో 1 లక్ష రూపాయలు బాధితులకు అందించడం జరిగిందన్నారు. నూతనంగా నియమితులైన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సంబంధించిన చట్టాలు గురించి అవగాహన పరుచుకొని వారి సంక్షేమం కోసం సమర్థవంతంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

అనంతరం మాన్యుయల్ స్కామింజర్స్ గురించి మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ లేరన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం అందించే వినియోగ సామాగ్రిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి,దాసిరాజు, ఖతీబ్ కౌసల్ భానో, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణకుమారి, నర్సాపురం డి.ఎస్.పి డా. జి.శ్రీ వేద,తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ఎ.వి. సూరిబాబు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించిన శ్రీచైతన్య విద్యార్థులు





**చింతలపూడి,మేజర్ న్యూస్** : స్థానిక చింతలపూడి శ్రీ చైతన్య విద్యాసంస్థలో గురువారం విద్యార్థులతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులంతా వైద్యుల వేషధారణ ధరించి పాఠశాలలోని విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి: అన్న ఆర్యోక్తి ని గుర్తు చేస్తూ విద్యార్థులంతా కూడా వైద్యులుగా స్థిరపడడం కోసం ఎంతగానో కృషి చేయాలని ముందు నుండి దానికి అనుగుణంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకుని విద్య అభ్యసించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏజీఎం పార్థసారథి రీజినల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పాల్గొని వైద్యం గొప్పతనాన్ని ప్రస్తుత సమాజంలో వైద్యులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను, వాటిని ఎదుర్కోవడం కోసం వైద్యులు చేస్తున్నటువంటి కృషి విద్యార్థులకు తెలియజేసారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆర్యోక్తిని అనుసరించి. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డిన్ చెన్నకేశవులు, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు ,ఏవో రవీంద్ర, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూ.8కోట్ల విలువైన సొత్తును ఎందుకు రహస్యంగా దాచారు ?





**-గృహనిర్మాణ సామాగ్రి గురించి తనకు ఇంతవరకు ఎందుకు చెప్పలేదు ?**

**- హౌసింగ్ అధికారులపై ఎమ్మెల్యే బడేటి చంటి ఆగ్రహం**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ప్రజలకు చెందాల్సిన సొత్తును దొంగదారిలో కాజేయాలని చూసే ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే బడేటి చంటి హెచ్చరించారు.ఈవిషయంలో దోషులెంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన తేల్చిచెప్పారు. కోడేలులోని హౌసింగ్ లే అవుట్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే చంటి అక్కడ ఒక ప్రైవేటు గూడౌన్‌లో దాచిఉంచిన గృహలబ్దిదారులకు చెందిన కొత్త డోర్‌లు, కరెంట్ మెటీరియల్‌ను పరిశీలించారు. వీటి లెక్కలు ఇప్పటివరకూ ఎందుకు బహిర్గతం చేయలేదంటూ అధికారులను ప్రశ్నించిన ఆయన తిరిగి ఆయా పనులకు ఎందుకు డబ్బు ఖర్చుపెట్టించారని మండిపడ్డారు. ఆ డబ్బు ఉంటే లే అవుట్‌లో రోడ్ల నిర్మాణం పూర్తయ్యుండేది కదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.హౌసింగ్ అధికారులు మూడేళ్ళ క్రితం తెచ్చిన ఏలూరు మండలానికి చెందిన గృహలబ్దిదారులకు చెందిన కొత్త డోర్లు, కరెంట్ మెటీరయల్స్‌ను కొందరు అవినీతి ఉద్యోగులు తరలించుకుపోతున్నారన్న విషయం తెలుసుకున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హుటాహుటిన స్థానిక కోడేలులోని హౌసింగ్ లే అవుట్‌కు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో ఒక ప్రైవేటు గోడౌన్‌లో దాచివుంచిన మెటీరియల్‌ను పరిశీలించారు. వాటి లెక్కలపై అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు.దానివెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఘాటుగా ప్రశ్నించారు. వారినుండి సరైన సమాధానం కరువవడంతో ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు గడిపోతున్నా 2022లో ఏలూరు మండలంలోని లబ్దిదారులకు మంజూరైన హౌసింగ్ మెటీరియల్ గోడౌన్‌లో ఉందన్న విషయం నేటికీ తన దృష్టికి తీసుకురాలేదన్నారు. దాదాపుగా 15వేల 536 మందికి లబ్దిదారులకు చెందిన 8కోట్ల 25లక్షల రూపాయల విలువైన సొత్తును ఎందుకు ఇలా మురగబెడుతన్నారో వారే చెప్పాలని మండిపడ్డారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామన్న ఆయన వీటిని సబ్సిడీ ద్వారా లబ్దిదారులకు అందించేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఆయన వెంట టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, బెల్లపుకొండ కిషోర్, అమరావతి అశోక్, లంకపల్లి సతీష్, హౌసింగ్ ఎఈ సురేష్, హౌసింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సామాన్యుడిలా సత్య హెయిర్ స్టైల్స్ షాప్ లోకి ఎమ్మెల్యే రోషన్




**చింతలపూడి,మేజర్‌న్యూస్** : లో జెడ్పి బాలికోన్నత పాఠశాలలో కార్యక్రమం ముగించుకుని వస్తూ గురుబట్ల గూడెం రోడ్డులో ఉన్న నరం నాగరాజు నిర్వహిస్తున్న సత్య హెయిర్ స్టైల్ లో ఒక సాదాసీదాగా అతి సామాన్యుడిలా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ షేవింగ్ చేయించుకుంటూ సరదాగా ముచ్చటించారు, నేను తెలుసా ?నా పరిపాల ఎలా ఉంది?చేస్తున్న పనులు ఎలా ఉన్నాయి? కూటమి ప్రభుత్వం పట్ల సంతోషంగా ఉన్నావా?అని ఆ వ్యక్తిని అడిగినప్పుడు, ఎంతో సంతోషంగా నాగరాజు మీరు మాకు బాగా తెలుసు సార్ మీరు మేమందరం అభిమానించే శాసనసభ్యులు అనిఅలాగే మీరు చేస్తున్న పనులు ప్రతిరోజు ప్రత్యక్షంగా,మీడియాలో చూస్తున్నామని, చాలా పనులు చేస్తున్నారని నిరంతర శ్రామికుడని, మీరు మా షాపుకు రావటం, మాతో కూర్చోవడం చాలా సంతోషంగా ఉందని కలలో కూడా ఊహించని విషయమని ఎంతో సంతోషపడ్డాడు, ఏదైనా సమస్య వచ్చినప్పుడు నేరుగా ఆయన కార్యాలయానికి రావచ్చు అని తెలియజేశారు.

# సిఎం అత్యంత ప్రాధాన్యత ఇచ్చే పీ-4కి బాసటగా నిలవాలి

**- నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి పెద్దమనస్సుతో ముందుకు రావాలి**

**- పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు,బ్యాంకు అధికార్లకు సూచన**

**- నావంతు తొలి సాయంగా రూ.10 లక్షలు : మంత్రి పార్థసారథి**

**నూజివీడు,మేజర్‌న్యూస్** : నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నూజివీడు నియోజక వర్గం అభివృద్ధి కోసం పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్టనర్ షిప్ ఫోరంలో వివిధ శాఖలు అధికారులు, బ్యాంకు అధికారులతో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక సమావేశం నిర్వహించి పీ-4 కార్యక్రమం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధిపథంలో నిలిపేందుకు ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబాటులు పెట్టేందుకు ఆహ్వానిస్తూ, పరిశ్రమలు స్థాపనకు విశేష కృషి చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ఇటీవల విశాఖపట్నంలో సిఐఐ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు స్పందించి 12 లక్షల కోట్ల రూపాయలకు పైగా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు.పరిశ్రమలు స్థాపనతో రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి బాటను పెట్టడంతోపాటు,మనరాష్ట్రంలోని యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా కలుగుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇష్టమైన పీ4 కార్యక్రమానికి మనమంతా బాసటగా




నిలవాలనిఅన్నారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంకు అధికార్లు పెద్ద మనస్సుతో ముందుకు రావాలని కోరారు. అందరూ ముందుకు వస్తే తొలి నావంతు సాయంగా రూ 10 లక్షలు అందజేస్తానని అన్నారు. పోలీసు వ్యవస్థ పనితీరు అభినందనీయం అని, దొంగతనం జరిగిన కొన్ని గంటలకే నగదును, బంగారాన్ని రికవరీ చేసి, దొంగలను అరెస్టు చేయటం జరుగుతుందని, ప్రజలకు భద్రత కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈసమావేశంలోసబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న,పారిశ్రామిక వేత్తలు,వివిధ శాఖలు అధికారులు, బ్యాంకు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర సెక్రటరీగా ' దొడ్డా '



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మండల పరిధి కొత్త ఈదర గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు దొడ్డ నాగరాజుని నియమించి నందుకు గురువారం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు దొడ్డా నాగరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దొడ్డా నాగరాజు మాట్లాడుతూ బిజెపిలో కష్టపడిన వారికి చక్కటి ప్రతిఫలం ఉంటుందని అందుకు తానే నిదర్శనమని, కింద స్థాయి నుంచి కష్టపడి పని చేయడం వల్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి తనకి కిసాన్ మోర్చా రాష్ట్ర సెక్రటరీగా నియమించారని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలియోపై అవగాహన ర్యాలీ



**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు ఆధ్వర్యంలో ఎండ్ పోలియో నినాదంతో కస్తూరి భాయ్ బాలికల కొలత పాఠశాల విద్యార్థినిలు,శ్రీ కృష్ణ దేవరాయ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు,వీరితో భారీ ర్యాలీని రిటర్న్ వై పార్థసారథి డిస్ట్రిక్ట్ పోలియో చైర్మన్,పిడి జి.డాక్టర్ పి.దామోదర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది,ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,రిటర్న్ ఎన్‌జివి బి.స్వామి,రిటర్న్ కొండలరావు,రిటర్న్ ఎన్ జగదీష్ న్,రిటర్న్ ఎన్ రోహిత్,రిటర్న్ కె హేమంత్, రిటర్న్ సి హెచ్ సుధీర్,రిటర్న్ నాగమణి ప్రియ,రిటర్న్ బి హెచ్ ప్రసాద్,రిటర్న్ టి ఎస్ పి కృష్ణమోహన్ తదితరులు పాల్గొని ర్యాలీని స్థానిక కస్తూరి భాయ్ పాఠశాల నుండి వైఎంహెచ్‌ఎ హాల్ ప్రాంగణం మీదగా పూల వ్యాపారం జరిగె స్థలం దగ్గర నుండి వయ మెయిన్ బజార్ వెంబడి తిరిగి కస్తూరి భాయ్ పాఠశాల ఆవరణకు ర్యాలీ చేరుకుందన్నారు.ఈ సందర్భంలో పోలియో ఆర్గనైజింగ్ చైర్మన్ చెన్న నాగభూషణరావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పోలియో లేని ప్రపంచాన్ని తీర్చిదిద్దడానికి 1985లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దీనిలో భాగంగా అన్ని దేశాలలో పోలియో నిర్మూలన జరిగిందని అన్నారు.

# కన్నుల పండువుగా స్వామివారి కళ్యాణం





**ముదినేపల్లి,మేజర్ న్యూస్** : మండలంలోని సింగరాయపాలెం-చేవూరు పాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ స్వామి వారి పుట్టలో పాలు పోసి లాంచనంగా ప్రారంభించారు.

భాజాభజంత్రీలు,మంగళ వాయిద్యాలు, హారతులతో స్వామివారి కల్యాణాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించారు.

ఈఉత్సవాలు డిసెంబర్ 7 వరకు నిర్వహించనున్నారు.

29న స్వామి వారి కళ్యాణ రథోత్సవం,30న స్వామివారి తెప్పోత్సవానికి కొలను వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఆర్ గంగా శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు , పలువురు ప్రముఖులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.